క్లుప్తంగా

చికిత్సకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక

రాజోలు: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న చింతలపల్లికి చెందిన సుజాతకు జైభీమ్ విజ్ఞాన సంఘం రూ.36,500 ఆర్థిక సాయం సమకూర్చింది. ఆర్థికసాయాన్ని, పండ్లను శుక్రవారం రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు బాధితురాలు భర్త మంద రవికుమార్‌కు అందజేశారు. ఆర్థిక సాయం సమకూర్చిన జైభీమ్ విజ్ఞాన సంఘ సభ్యులను ఎమ్మెల్యే రాపాక అభినందించారు. మట్టా సురేష్, నల్లి నాగబాబు, తెన్నేటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూపుపై అవగాహన ఉండాలి

మలికిపురం: స్థానిక ఎంవీఎస్ జేఎస్ అండ్ ఆర్వీఆర్ ప్రభుత్వ ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షల శిబిరం జరిగింది. పాలకొల్లు ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో 550 విద్యార్థులకు బ్లడ్ గ్రూపు నిర్ధారించారు. ప్రిన్సిపాల్ టి.సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేసే దాతృత్వాన్ని కలిగి ఉండాలని, రక్తాన్ని దానం చేయడం ద్వారా ఒక నిండు ప్రాణాన్ని బ్రతికించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆపద్బంధు వలంటరీ బ్లడ్ బ్యాంక్ అధినేత ఇ.శ్రీధర్, గణేష్, బాబి, ప్రశాంతి, బయోటెక్నాలజీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నక్క రమేష్‌బాబు, కేవీహెచ్ విజయ కుమార్ రహేల్‌బాబు. డి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా యానిమేటర్లు పని చేయాలి

అంబాజీపేట: డ్వాక్రా మహిళల సాధికారత, సంక్షేమమే లక్ష్యంగా యానిమేటర్లు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ వెలుగు అధికారులకు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వెలుగు అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని స్త్రీనిధి రుణాలు, సీఐఎఫ్, వీఆర్ఎఫ్, ఎఫ్‌పీఓ, హెచ్‌డీ, ఉన్నతి, ఎఫ్ఈఓ, బ్యాంకు లింకేజీ రుణాలు, పాలవెల్లువ, జగనన్న తోడు పథకాల పంపిణీపై పర్యవేక్షణ ఉండాలన్నారు. స్త్రీనిధి లోన్లు రికవరీ పెండింగ్‌లు లేకుండా చూడాలని ఉంటే వాటిని వెంటనే జమ చేసేలా చూడాలన్నారు. గ్రామ సచివాలయంలో జరిగే సభలకు వీవోఏలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వెలుగు ఏపీఎం ఆర్‌డీఏ గంగాధర్, సీసీలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు

సఖినేటిపల్లి: పచ్చని చెట్లు–ప్రగతికి మెట్లు అని సఖినేటిపల్లిలంకకు చెందిన ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాజోలు క్లస్టర్ కో ఆర్డినేటర్, తెలుగు టీచర్ గుండేపల్లి ప్రభావతి అన్నారు. శుక్రవారం రామేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభావతి ఆధ్వర్యాన నా మట్టి–నా దేశం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పచ్చని చెట్లు–ప్రగతికి మెట్లు అంటూ విద్యార్థులతో కలసి ఆమె ర్యాలీ చేశారు. అలాగే బోధనా సిబ్బంది, విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో ఆమె వివిధ రకాల మొక్కలు నాటారు. పాఠశాల హెచ్ఎం ఎంవీకే శ్రీనివాస్, పలువురు టీచర్లు పాల్గొన్నారు.

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

అంబాజీపేట: స్థానిక శ్రీనివాస్‌నగర్ చెరువు గట్టు వద్ద శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డి ట్రాక్టర్‌కు నిప్పంటుకుని రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వై.సూర్యతేజకు చెందిన ఎండు గడ్డిని ఓ ట్రాక్టర్‌లో శ్రీనివాసనగర్‌కు వస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలి నిప్పంటుకుంది. ఎండుగడ్డి నుంచి వస్తున్న మంటలను అమలాపురం అగ్నిమాపక అధికారి కె.మురళీ కొండబాబు తన సిబ్బందితో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో గడ్డితో పాటు ట్రాక్టర్‌కు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

ఆత్రేయపురం: మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన పసుపులేటి దుర్గాప్రసాద్ (28) పురుగుమందు తాగి శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై బీవై కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఇంటిలో భార్యతో గొడవపడి పంట పొలంలో ఉపయోగించే పురుగుమందు తాగాడు. దీంతో స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. తండ్రి నరసయ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కూరగాయల వ్యాపారి మృతి

మలికిపురం: లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యుడు, కూరగాయల వ్యాపారి రేకపల్లి రాంబాబు మృతి చెందారు. దీంతో శుక్రవారం షాపులు బంద్ పాటించి సంతాప సభ నిర్వహించారు. రాంబాబు చిత్రపటానికి వర్తకులు నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చాంబర్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు, చాంబర్ ప్రతినిధులు పలచోళ్ళ నారాయణరావు, అడబాల గంగరాజు, మండేల రామ్మూర్తి, బొడ్డపాటి రవి, పలచోళ్ళ రాంబాబు, కడియాల సూర్యప్రకాశరావు, బోనం కాశి, రాయుడు కృష్ణమూర్తి, ముదునూరి హరిరామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.



రాజోలు శిబిరంలో పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న నాయకులు



కేశనపల్లి ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు



పి.గన్నవరం శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం



ఊబలంక సురక్ష శిబిరంలో స్టాల్స్ పరిశీలిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు



పల్లిపాలెంలో సురక్ష శిబిరంలో వైద్య సేవలు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ అన్నపూర్ణ

ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత

- ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు
- జోరుగా జగనన్న సురక్ష వైద్య శిబిరాలు

అంబాజీపేట: ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు సీఎం జగన్ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పుల్లేటికుర్రు సచివాలయం-1లో డీటీ పి.నాగపద్మ లక్ష్మి పర్యవేక్షణలో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ 523 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పబ్బినీడి రాంబాబు, ముత్తాబత్తుల ప్రశాంత్, నీతిపూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల రక్షణకు కవచంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం పాశర్లపూడిబాడవ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగింది. శిబిరాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు, సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ అంకాడి వీరాంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ యూవీవీ సత్యనారాయణ ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. జగనన్న ఆరోగ్య



పుల్లేటికుర్రులో రోగులకు సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

సురక్ష సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాశర్లపూడి సత్రం చైర్మన్ వాసంశెట్టి రామకృష్ణ, మండల జేసీఎస్ చైర్మన్ జక్కంపూడి వాసు తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: మండలంలోని కేశనపల్లిలో జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ముత్యం వీరస్వామి నాయుడు పాల్గొని ఆరోగ్యం అందరికీ అందాలని సీఎం ప్రవేశపెట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ సద్వినియోగం చేసుకుని ఉచిత మందులు ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ యెనుముల నాగు, పీఏసీఎస్ చైర్మన్ యెనుముల నారాయణస్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకర బాబ్జి, పార్టీ మండల అధ్యక్షుడు అడబాల బ్రహ్మాజీ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: రాజోలు గ్రామ సచివాయం-2 పరిధిలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో 563 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ రేవు జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, ఎంపీటీసీలు కొపనాతి పుష్పలత, చెల్లింగి లక్ష్మీ ఈశ్వరి, దార్ల పెదబాబు, మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా పి.గన్నవరం-1 గ్రామ సచివాలయం వద్ద వైద్య శిబిరాన్ని సర్పంచ్ బొండాడ నాగమణి శుక్రవారం ప్రారంభించారు. వైద్య నిపుణులు కె.సుబ్బరాజు, మణిదీపిక తదితరులు 304 మందికి వైద్య సేవలు పరీక్షలు చేసి, మందులు అందజేశారు. నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు, డీఎల్‌పీఓ ప్రభాకరరావు, తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీఓ ఎం.భారతి, మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రావులపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజారోగ్యం కోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఊబలంకలో ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ వద్ద సచివాలయం-2 పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో 567 మందికి వైద్య సదుపాయం కల్పించినట్టు ఎండీపీఓ జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొక్కిరగడ్డ లక్ష్మి, ఎంపీటీసీ మల్లిడి లావణ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లిడి రామిరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: మండలంలోని పల్లిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో జి.భీమారావు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ సందర్శించారు. సర్పంచ్ ఒడుగు శ్రీను అధ్యక్షతన ఏర్పాటైన ఈ శిబిరంలో రోగులకు వైద్య సిబ్బంది అందజేస్తున్న సేవలను ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను ఆమె పరిశీలించారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, పార్టీ వైస్ ప్రెసిడెంట్ పెదపాటి నాగలక్ష్మి, దేవస్థానం సర్పంచ్ కొండా జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని పులిదిండిలో జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలంతా వారి ఇంటి వద్దే ఉచిత వైద్య పరీక్షలు, మందులు పొందగలుగుతున్నారని పార్టీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, సర్పంచ్ సూర్యసుందర సీతాకుమారి, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్ అన్నారు. వారు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొన్నారు.

విశేష స్పందన

అయినవిల్లి: మండలంలోని అయినవిల్లిలంకలో ఏర్పాటు చేసిన సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. శుక్రవారం అయినవిల్లిలంకలో అయినవిల్లి పీహెచ్‌సీ వైద్యురాలు బి.మంగాదేవి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. సుమారుగా ఈ కార్యక్రమంలో 506 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి ప్రభుత్వం అందించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ నాగలక్ష్మమ్మ, ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య, ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచ్ కుమ్మరి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి అర్హత ఒక్కటే ప్రామాణికం

- ఎమ్మెల్యే రాపాక
- శివకోడులో గడప గడపకూ..

రాజోలు: సంక్షేమ పథకాలు మంజూరు చేయడానికి అర్హత ఒక్కటే ప్రామాణికంగా ప్రభుత్వం తీసుకుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం శివకోడులో ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, ఆయన కుమారుడు రాపాక వెంకట్‌రామ్‌లు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శివకోడుపాలెంలో మాజీ ఎంపీటీసీ పందే నాగలక్ష్మి, శ్రీనివాస్ దంపతులతో పాటు పలువురు మహిళలు ఎమ్మెల్యే రాపాకకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు పొందాలంటే ఎన్నో ప్రయాసలు పడాల్సి వచ్చేదన్నారు. గ్రామాల్లో ఉండే జన్మభూమి కమిటీల వద్దకు వెళ్లి వారిని ప్రసన్నం చేసుకోవలసిన పరిస్థితులు ఉండేవన్నారు. ప్రస్తుతం దానికి భిన్నంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చారన్నారు. సంక్షేమ పథకం మంజూరు చేయడానికి అర్హత ఉంటే చాలని, నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాకు సంక్షేమ పథక లబ్ధి సొమ్ము జమ చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ని మళ్లీ సీఎంగా విజయపథంలో నిలపాలని ఎమ్మెల్యే రాపాక కోరారు. సర్పంచ్ నక్కా రామారావు, రాజోలు సొసైటీ అధ్యక్షుడు కూనపరెడ్డి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ గెద్దాడ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పాలపర్తి ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ కసుకుర్తి రామకృష్ణ, పందే నాగ శ్రీనివాస్, పితాని నాగరాజుస్వామి, తిక్కిశెట్టి శ్రీనివాసరావు, కోళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



శివకోడులో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

ఆకట్టుకున్న నవదుర్గల వేషధారణ



నవదుర్గల వేషధారణలో విద్యార్థులు

మామిడికుదురు: విజయదశమిని పురస్కరించుకుని చెడుపై మంచి ఏ విధంగా విజయం సాధిస్తుందో వివరిస్తూ ముందస్తు దసరా వేడుకలను నగరంలోని ప్రైవేటు స్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నవదుర్గలు, మహిషాసురమర్దిల వేషధారణలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వీటితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అబ్బురపర్చారు. డీవీవీ సత్యనారాయణ, జక్కంపూడి శివప్రసాద్, గుబ్బల మౌనికాదేవి పాల్గొన్నారు.

సమాజ శాంతి కోసం అందరూ ప్రార్థించాలి



పెదకందాలపాలెం చర్చిలో ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు దంపతులు

పి.గన్నవరం: సమాజ శాంతి కోసం అందరూ ప్రార్థనలు చేయాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. నాగుల్లంక శివారు పెదకందాలపాలెం న్యూజెరూషలెం ప్రార్థనా మందిరం 23వ వార్షికోత్సవ వేడుకలను చర్చి వ్యవస్థాపకుడు జి.దానియేలు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సభలో చిట్టిబాబు మాట్లాడారు. దైవిక సేవలతో పాటు, సమాజ సేవలు అందిస్తున్న దానియేలును చిట్టిబాబు అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దంపతులను దానియేలు సత్కరించారు. చర్చి 23వ వార్షికోత్సవ కేకును చిట్టిబాబు కట్ చేశారు. కార్యక్రమంలో బ్రదర్ జె.శాంతమూర్తి, గెద్దాడ నాగేశ్వరరావు, కరుణకుమార్, కె.ఇర్మియా, యు.జాన్‌బాబు, అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

అర్చకుల నిరసన

కొత్తపేట: రాష్ట్ర ఆదిశైవ అర్చక సంఘం అధ్యక్షుడు యనమండ్ర సీతారామశర్మను అర్చక సమాఖ్య నాయకులు అవమానించడాన్ని మండలంలోని మందపల్లి ఉమా మందేశ్వర స్వామి ఆలయ అర్చకులు తీవ్రంగా ఖండించారు. ఆ మేరకు వారు శుక్రవారం సాయంత్రం ఆలయ రాజగోపురం వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ 1941లో రిజిస్టర్ కాబడిన ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ సంఘానికి ప్రస్తుతం సీతారామశర్మ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ఇటీవల రాజమహేంద్రవరంలో దేవదాయ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈఓలు, అర్చక సంఘ నాయకుల సమీక్షలో సీతారామశర్మను అర్చక సమాఖ్య నాయకుడు ఆత్రేయబాబు దూషించి అవమానించారని తెలిపారు. రిజిస్టర్డ్ సంఘాన్ని సంఘమే లేదనడం తగదన్నారు. సంఘానికి, సీతారామశర్మకు ఆత్రేయబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు అయిలూరి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మందపల్లి శనైశ్చర ఆలయం వద్ద నిరసన తెలుపుతున్న అర్చకులు

ఆర్‌బీకేలతో రైతు భద్రం

మలికిపురం: సీఎం జగన్ ప్రవేశపెట్టిన రైతుభరోసా కేంద్రాలు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని మలికిపురం తహసీల్దార్ వీవీఎల్ నరసింహారావు అన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం మండల కార్యాలయంలో చైర్మన్ నల్లి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా తహసీల్దార్ పాల్గొని మాట్లాడుతూ పంట నష్టం పరిహారం రావాలంటే ఈ–క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావలసిన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని అగ్రికల్ అసిస్టెంట్ల ద్వారా రైతులు పొందాలని చైర్మన్ శివకుమార్ చెప్పారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.రాకేష్ గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు అశోక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వేణు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల రిలే దీక్షలు

ఆలమూరు: న్యాయవాదుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న ఆందోళనలో భాగంగా ఆలమూరులో న్యాయవాదుల చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజు కొనసాగాయి. న్యాయవాదుల డిమాండ్ సాధనలో భాగంగా మొదటి దశలో కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేయగా రెండో దశలో రిలే దీక్షలు చేపట్టిన విషయం చేపట్టారు. ఆలమూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలో సీనియర్ న్యాయవాదులు సలాది వీవీ సత్యనారాయణమూర్తి, జె.సత్యనారాయణ, ఆదిమూలం అబ్బులు నాయుడు, బి.మహేష్, వి.నరసింహమూర్తి పాల్గొన్నారు. రిలే దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు పలువురు మద్దతు తెలియజేసి సంఘీభావం ప్రకటించారు.

అక్రమ మద్యం ధ్వంసం

ఆలమూరు: స్థానిక ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ సారా, మద్యం బాటిళ్లను అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు అమలాపురం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసరావు, ఆలమూరు ఎస్ఈబీ ఎస్సై పి.రాంబాబు ఆధ్వర్యంలో ఈ ఏడాది మే, జూన్, జూలై నెలల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన సుమారు రూ.1.31 లక్షల విలువైన సారా, మద్యం బాటిళ్ల ధ్వంసం జరిగింది. అందులో 25 కేసులకు సంబంధించి రూ.32,400 విలువైన 130 లీటర్ల సారా, రూ.99 వేలు విలువైన రాష్ట్రానికి చెందిన డీపీఎల్ 22 బాటిళ్లు, ఎన్‌డీపీఎల్ 26 కేసుల్లో 172 లీటర్లు (328 బాటిళ్లు) ఉన్నాయి. స్థానిక ఎస్ఈబీ స్టేషన్ ఆవరణలో వీటిని ఆలమూరు వీఆర్వోలు ప్రసాద్, వెంకట్ల సమక్షంలో ధ్వంసం చేశారు.

ఈ–క్రాప్ నమోదు త్వరగా పూర్తి చేయాలి

మామిడికుదురు: ఈ–క్రాప్ పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ రియాజ్ హుస్సేన్ సూచించారు. అప్పనపల్లిలో జరుగుతున్న ఈ–క్రాప్ పంట నమోదును ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, వీఏఏలు, వీహెచ్ఏలతో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. వరి పంటకు సంబంధించి 2410 ఎకరాల్లో ఈ–క్రాప్ పంట నమోదు పూర్తయిందన్నారు. కొబ్బరి తోటలకు సంబంధించిన నమోదు మాత్రమే మిగిలిందని చెప్పారు. కొబ్బరి తోటలు, రొయ్యల చెరువులు, చేపల చెరువుల విస్తీర్ణం నిర్ధారించి వాటిని కూడా ఈ–క్రాప్ నమోదు పరిధిలోకి తీసుకు రావాలన్నారు. ఈ ప్రక్రియలు త్వరితంగా పూర్తి చేయాలని తహసీల్దార్ పేర్కొన్నారు. సమావేశంలో ఏఓ బి.మృదుల, హార్టికల్చర్ అధికారి ఎం.శైలజ, డీటీ శరణ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీని సందర్శించి ఐఎస్‌ఓ కోఆర్డినేటర్

రావులపాలెం: ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ) సర్టిఫికేషన్ పొందేందుకు నామినేట్ చేయడంలో భాగంగా శుక్రవారం ఐఎస్ఓ కోఆర్డినేటర్ రషీద్ రావులపాలెం గ్రామ పంచాయతీని సందర్శించారు. కేరళ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చిన రషీద్ గ్రామ పంచాయతీని సందర్శించి ప్రజలకు కల్పిస్తున్న అన్ని సదుపాయాలను, రికార్డులను పరిశీలించారు. సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఇతర వార్డు సభ్యులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ పంచాయతీ పరిధిలోని పలు అంశాలను ఆయనకు వివరించారు.



ఐఎస్ఓ కోఆర్డినేటర్ రషీద్‌కు స్వాగతం పలుకుతున్న సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు అగ్రపీఠం

మామిడికుదురు: సంక్షేమ పథకాల అమల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి మైనార్టీలకు అగ్రపీఠం వేస్తున్నారని కోనసీమ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ పేర్కొన్నారు. మామిడికుదురు మసీదులో శుక్రవారం జరిగిన సమావేశానికి వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు సజ్జాద్ హుస్సేన్ అధ్యక్షతన వహించారు. నవరత్నాలతో ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం మైనార్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చి చరిత్ర సృష్టించిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా మైనార్టీలకు ప్రాధాన్యం ఇస్తున్న జగన్‌కు మైనార్టీలు అండగా నిలవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మైనార్టీలకు మేలు చేస్తున్న జగన్‌ను తోడుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని ఖాదర్ పేర్కొన్నారు.



మామిడికుదురు సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ ఖాదర్

సమావేశంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎండీవై షరీఫ్, మత గురువు షబ్బర్ అలీజైదీ, ఉప సర్పంచ్ అన్వర్‌తాహిర్ హుస్సేన్, కో-ఆప్షన్ సభ్యుడు నూర్జైన్ అబ్బాస్, అబేద్ అలీ పాల్గొన్నారు.

ఓఎన్జీసీ వాహనాల అడ్డగింత

సఖినేటిపల్లి: తమ భూముల్లో మోరి ఓఎన్జీసీ సంస్థ వేసిన పైపులైన్లకు నష్టపరిహారం ఇంత వరకూ చెల్లించలేదని నిరసిస్తూ శుక్రవారం కేశవదాసుపాలెం ప్రధాన రహదారిలో సదరు సంస్థకు చెందిన వాహనాలను సంబంధిత రైతులు అడ్డగించారు. 2021లో గ్రామ పరిసర ప్రాంతాల్లో సంస్థ ఐదు లైన్ల గ్యాస్ పాత పైపులైను స్థానే కొత్త గ్యాస్ పైపు లైన్లు వేసిందని, ఇందులో మొత్తం 160 మందికి గాను సుమారు 100 మందికి నష్టపరిహారం చెల్లించి, మిగిలిన 60 మందికి పరిహారం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుపుతోందని వారు తెలిపారు. అయితే తమకు కచ్చితమైన హామీ సంస్థ నుంచి వస్తేనే ఆందోళన విరమిస్తామని, లేని యెడల కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. పేరాబత్తుల సత్యనారాయణ మూర్తి, బెల్లంకొండ కృష్ణమూర్తి, బెల్లంకొండ సత్యనారాయణ, పేరాబత్తుల సత్యనారాయణ మూర్తి, బెల్లంకొండ సూర్యనారాయణ, పేరాబత్తుల ఉమా మహేశ్వరరావు, కె.వెంకట ప్రసాద్, వై.శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే జైలు

అయినవిల్లి: మైనర్లకు వాహనాలు ఇస్తే వారితో పాటు వాహనాల యజమానులకు జైలు శిక్ష తప్పదని అయినవిల్లి ఎస్సై నాగేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం ముక్తేశ్వరం సెంటర్లో మైనర్ డ్రైవింగ్‌పై ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా వాహనాలు నడిపిస్తే మైనర్‌లకు శారీరక, మానసిక సామర్థ్యం తక్కువగా ఉంటుందన్నారు. ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువన్నారు. చట్ట ప్రకారం మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై కూడా కేసులు తప్పవన్నారు. పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా జైలు పాలు కావాల్సి వస్తుందన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

ఆత్రేయపురం: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఎంపీపీ కుండ అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ నాతి బుజ్జి ఆధ్వర్యంలో పేరవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ నాతిబుజ్జి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల ఉన్నత శిఖరాలను చేరుస్తాయన్నారు. ఎస్సై కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రవర్తన వారి భవిష్యత్‌పై ప్రభావితం చూపుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వరప్రసాద్, సీడీపీఓ శారదాదేవి, సర్పంచ్ విజయభారతి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నా మట్టి.. నా దేశం

అంబాజీపేట: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా మట్టి–నా దేశం కార్యక్రమాన్ని అంబాజీపేట ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీఓ కె.సత్యనారాయణ, ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్‌లు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లోని విద్యార్థులు సేకరించిన మట్టిని సేకరించి మండల కేంద్రానికి తీసుకువచ్చారన్నారు. మట్టి కలశాలను చేతులతో పట్టుకుని 'మేరీ మాటీ, మేరా దేశ్' అంటూ నినాదాలు చేస్తూ దేశ భక్తిని చాటారు. సేకరించిన మట్టిని అమలాపురం పంపేందుకు పెద్ద కలశం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ బి.మమత, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



అంబాజీపేట ఎంపీడీఓ కార్యాలయం వద్ద మట్టి కలశంతో ఎంపీపీ వెంకటేశ్వరరావు

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

రావులపాలెం: విద్యార్థులు సక్రమమైన మార్గంలో నడుచుకుంటూ ప్రణాళికతో చదివితే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని పలువురు వక్తలు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం కళాశాలలో జాయిన్ అయిన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సెకండియర్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ కృష్ణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన మార్గాలను అవలంబించుకొని, సరైన ప్రణాళికతో చదివి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ కె.రాహుల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా తయారవ్వాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ప్రపంచ గుడ్డు దినోత్సవం

పి.గన్నవరం: కోడి గుడ్డు కల్తీ లేని పోషక విలువలు కలిగిన ఆహారమని పోతవరం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కత్తుల ఆనందరావు అన్నారు. పాఠశాలలో శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వారానికి ఐదు సార్లు గుడ్డును అందిస్తున్నట్టు వివరించారు. ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, మహ్మద్ ఇస్మాయిల్, జి.శ్రీనివాస్, సీహెచ్ వరలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.